సత్యభామ శపథం

ఎమ్. డి. చైతన్య

వేగంగా వెళ్తున్న స్కూటర్ నడిచి వెళ్తున్న ఆ అపరంజి బొమ్మను చూసి ఆటోమెటిక్‌గా స్లో అయింది.

స్కూటర్‌ను నడుపుతున్న అతని పేరు కృష్ణమోహన్. పాతికేళ్ళుంటాయి. మనిషి అందంగా వుంటాడు. ఖరీదైన బట్టలు వేసుకున్నాడు. పాతిక లక్షల ఆస్తికి అతనొక్కడే వారసుడు.

ఆమెను వెనుక వైపునుంచి చూసి అజంతా శిల్పంలా వుంది అనుకున్నాడు. ఆ అమ్మాయి తప్పకుండా అందంగా వుండి తీరుతుంది అనికూడా అనుకున్నాడు.

అపరంజి బొమ్మ ఫుట్‌పాత్ పై హంసలా నడుస్తోంది. అయిదు అడుగుల అయిదు అంగుళాల పొడవు, పొడవుకు తగిన పర్సనాలిటి. పచ్చని మేని ఛాయ. నల్ల త్రాచులా వున్న పొడవైన ఆమె జడ ఆమె పిరుదులపై లయబద్ధంగా నాట్యం చేస్తోంది. పసుపు పచ్చని షిఫాన్ చీర, మ్యాచింగ్ బ్లౌజు, పచ్చని ఆమె శరీరానికి వింత

అందాన్ని సమకూర్చి పెడుతున్నాయి. బంగారు బొమ్మ నడిచిపోతున్నదా అనే అనుభూతి కలిగింది కృష్ణ మోహన్ కు.

సంధ్యా సమయం. ఆ రోడ్డుమీద జనం పలుచగానే వున్నారు.

కృష్ణమోహన్ ఆమె వదనారవిందాన్ని చూడాలని ఆరాటపడి స్కూటర్ ముందుకు తీసుకువెళ్ళి తలతిప్పి వెనక్కి చూశాడు. అతని అంచనా తప్పలేదు. ఆమె భువనమోహనంగా వుంది.

ఆమెతో మాట్లాడాలని ముచ్చటపడ్డాడు. కానీ ఎలా? తను అర్జంటు పనిమీద వెళుతున్నాడు.

అతను మరొక అందమైన యువతి ఇంటికి ఆమె పుట్టిన రోజు పండుగ సందర్భంగా హాజరు కావడానికి వెళుతున్నాడు. ఆమె పేరు రాధ. ఆ ఊళ్ళో పెద్ద బిజినెస్ మాగ్నెట్ గోపాలరావుగారి కూతురు.

రాధ అతని కళ్ళముందు కదులుతో వుంటే ఫుట్ పాత్ మీద కనిపించిన అమ్మాయిని మరచిపోవడం తేలిక అయింది.

రాధ అందగా వుందా? ఫుట్ పాత్ మీద కనిపించిన అమ్మాయి అందంగా వుందా? అతని ఆత్మ అడుగుతుంది.

అతను ఎటూ తేల్చుకోలేక పోయాడు.

రాధ ప్రక్కన దొంతర్లగా పేర్చిన డబ్బు, నగలు కన్పిస్తున్నాయి.

ఫుట్ పాత్ మీద కనిపించిన అమ్మాయి ప్రక్కన పెద్ద క్వశ్చన్ మార్కు బోర్డు వ్రేలాడుతుంది.

క్రమంగా రాధ రూపం అతని మనసంతా ఆక్రమించింది.

రోడ్డుమీద ఎవడో సైకిల్ మీద అడ్డంగా వచ్చాడు.

కృష్ణమోహన్ ఆలోచనల్లోంచి తేరుకొని స్కూటర్ సడన్ బ్రేక్ వేశాడు. కానీ అప్పటికే ఆలస్యం అయి పోయింది.

సైకిల్ వాలా అల్లంత దూరాన పడిపోయాడు. సైకిల్ ఎటో పడిపోయింది.

2

గంట ఆలస్యం!

అప్పటికే పురప్రముఖులు రాధ స్నేహితురాళ్ళు, గోపాలరావు బిజినెస్ తాలూకూ వ్యక్తులు వేంచేసారు. ఆ భవనమంతా రకరకాల వ్యక్తులతో సందడిగా వుంది.

ఇంకా కేక్ కట్ చెయ్యడం, బర్త్ డే స్లోగన్ పాడటం వగైరా కార్యక్రమం జరగలేదు.

రాధకృష్ణుల శాండల్ వుడ్ విగ్రహాన్ని రాధ పుట్టిన రోజు కానుకగా తెచ్చాడు కృష్ణమోహన్.

విగ్రహం చాలా అందంగా వుంది. శిల్ప కళా ప్రతిభను చాటుతోంది.

ప్రజెంటేషన్ ఆమె చేతిలో పెట్టాడు.

రాధ దాన్ని విశితంగా పరికించి చూసింది. అతను తనకా బహుమతిని ఇవ్వడంలోగల సారూప్యాన్ని అర్థం చేసుకొని చిన్నగా నవ్వుకుంది.

"ఏమిటి ఇంత ఆలస్యం చేశారు?"

"దురదృష్టం వెంటాడింది."

"దురదృష్టమా? అసలేమైంది?"

"యాక్సిడెంట్!"

"మీకా? దెబ్బలేమీ తగల్లేదు కదా!"

"నాకేం దెబ్బలు తగల్లేదు. స్కూటర్ క్రిందికి వచ్చిన

సైకిల్ వాలాకు తల పగిలింది."

"మైగాడ్! అతను ఎలా వున్నాడు."

"ప్రమాదం లేదు. హాస్పిటల్లో చేర్పించి వస్తున్నాను."

వాళ్ళ సంభాషణకు అంతరాయం కలిగిస్తూ—రాధ మిత్రురాలు "హాయ్ రాధ! విష్ యూ మెనీ రిటర్న్స్ ఆఫ్ ది డే!" అంటూ వచ్చి ఒక పెద్ద ప్యాకెట్ ప్రజంటేషన్ గా ఇచ్చింది.

కృష్ణమోహన్ ప్రక్కకు తప్పుకున్నాడు. కానీ—ఆ వచ్చినామెను చూసి ఆశ్చర్యంనుండి తేరుకోలేక పోయాడు.

గంట క్రితం ఫుట్ పాత్ పై నడుస్తూ కనిపించిన భువనైక సుందరి, ఇందాక జరిగిన యాక్సిడెంటుకు సిసలైన కారకురాలు.

ఆమె తన అంచనా స్రవంతిలోకి రాకపోతే యాక్సిడెంటు జరగకపోయేది.

మిత్రురాళ్ళు ఇద్దరూ యేవో మాట్లాడుకుంటున్నారు.
కృష్ణమోహన్ కి మంచి ఛాన్స్ దొరికింది.
ఇద్దర్లో ఎవరు అందగత్తో పోల్చుకోడానికి సరైన అవకాశం.

కొంచెం దూరాన నిలబడి ఇద్దర్నీ మార్చి మార్చి చూడడం మొదలుపెట్టాడు.

ఎవరి అందం వారిదే!

ఒకరు మేనక అయితే—మరొకరు తిలోత్తమ.

రాధ తండ్రి గోపాలరావుగారు దగ్గరుండి బర్త్ డే కేక్ కోయించి ఒక ముక్క తినిపించడం, అందరూ కలిసి బర్త్ డే స్లోగన్ పాడడం, ఆ తర్వాత టేసీటి

విందు జరగడం వరసగా జరిగాయి.

అప్పటికి రాత్రి ఎనిమిది దాటింది.

కృష్ణమోహన్ రాధ దగ్గర, గోపాలరావు దగ్గర సెలవు తీసుకొని బయటపడ్డాడు.

మోటర్ కొంచెం ముందుకు పోనిచ్చి ఒక కార్నర్ దగ్గర ఆపాడు. అతని ఆలోచనలన్నీ ఆ భువనైక సుందరి చుట్టూ గిరగిరా తిరుగుతున్నాయి.

తను ఆ ఇంటినుండి బయటపడేటప్పుడు ఆమె తన స్నేహితుల దగ్గర వీడ్కోలు తీసుకుంటూ కనిపించింది! బహుశ ఈపాటికి ఆమె ఇంట్లోంచి బయలుదేరివుంటుంది.

కృష్ణమోహన్ సిగరెట్టు వెలిగించి—గడియారంకేసి చూసుకున్నాడు.

ఎనిమిదింబావు.

ఆమె వస్తుందేమోనని వీధిలోకి పరికించి చూశాడు.

దూరంగా హంసలా నడుస్తూ ఒక యువతి వస్తూంది.

బహుశా భువనైక సుందరే కావచ్చు. రెప్పవేయకుండా నడచి వస్తున్న ఆమెనే చూస్తున్నాడు.

యస్! భువనైక సుందరి!

ఆమె ఒక చెట్టు దగ్గర ఆగింది. అది బస్ స్టాప్.

అటుగా ఒక ఆటో వెళ్తోంది.

"ఏయ్ ఆటో!" ఆమె కేకవేసి చేయి వూపింది.

ఆటోవాలా ఆమె ఆక్రందనను వినిపించుకోకుండా వెళ్ళిపోయాడు.

కృష్ణమోహన్ మోటర్ స్టార్టుచేసి కూర్చున్నాడు. స్లోగా వెళ్ళి భువనైకసుందరి సమీపంలో ఆపాడు.

ఆమె అతడివైపు చూసింది.

"మీరు రాధగారి ఫంక్షన్‌కి వచ్చినట్లున్నారు"

నెమ్మదిగా పలకరించాడు కృష్ణమోహన్.

క్షణం నిశ్శబ్దం.

"ఆటోకోసమా."

"ఔను. బస్సులు లేవు. ఆటో దొరకడంలేదు."

"మీకు అభ్యంతరం లేకపోతే— నేను మీకు లిఫ్ట్ ఇస్తాను."

"అంతకంటేనా, పదండి!" అందామె.

కృష్ణమోహన్ హృదయం ఆనందంతో పరవశించింది.

ఆమె స్కూటర్ వెనక కూర్చుంది.

"సరిగ్గా కూర్చున్నారా?"

"వూఁ" అందామె.

స్కూటర్ ముందుకు వురికింది.

స్కూటర్ వెళుతున్నంతసేపు ఏమీ మాట్లాడుకోలేదు.

3

పావుగంట తర్వాత ఆమె గమ్యం వచ్చేసింది.

అదొక కాలనీ. ఆ కాలనీలోని "సి" టైపు క్వార్టర్సులో వుంటుందామె.

"టీ త్రాగి వెళ్దురుగానీ రండి" అంటూ ఆహ్వానించింది.

"వద్దండీ" అంటూ మొహమాటపడుతూ అన్నాడు.

"ఫర్వాలేదు రండీ!" అంటూ ఆమె బలవంతం చేసింది.

కృష్ణమోహన్ స్కూటర్ని ఒకప్రక్కగా పార్క్ చేసి ఇంట్లోకి నడిచాడు.

ఆ ఇంట్లో ఎవ్వరూ లేరు. ఆమె ఒక్కతే వున్నట్లు గెస్ చేశాడు.

ఆమె కుర్చీ చూపెట్టింది.

కృష్ణమోహన్ కూర్చున్నాడు.

ఆ షట్లో రెండు గదులతో పాటు ఒక చిన్న కిచెన్, బాత్‌రూం, లెట్రిన్, చుట్టూ కాంపౌండ్ గోడా వున్నాయి.

ఆమె కిచెన్‌లోకి వెళ్ళి అయిదు నిమిషాల్లో టీ కప్పులతో తిరిగి వచ్చింది.

"టీ తీసుకోండి!" కప్పు అందించింది.

ఆమె కూడా కుర్చీలో కూర్చొని టీ త్రాగడం మొదలు పెట్టింది.

అతను టీ త్రాగుతూ "బావుంది" అని మెచ్చుకున్నాడు.

ఆమె చిన్నగా నవ్వి "థాంక్యూ" అన్నది.

కృష్ణమోహన్ టీ త్రాగుతూ ఆమె అందాన్ని ఆస్వాదిస్తున్నాడు.

ఆ విషయం ఆమె కనిపెట్టి సిగ్గుపడింది.

టీ త్రాగి కప్పు ప్రక్కన పెడుతూ—

"మీ స్వీట్ నేమ్ యేమిటో చెప్పనే లేదు" అన్నాడు.

ఆమె కళ్ళెత్తి అతనివైపు చూస్తూ "సత్యభామ" అన్నది.

"వెరీ నైస్ నేమ్!"

"థాంక్యూ!" సిగ్గుపడుతూ అన్నది.

రెండు క్షణాలు నిశ్శబ్దం.

"మీ పేరేమిటో చెప్పనేలేదు" ఈసారి సత్యభామ అడిగింది.

అతను నవ్వి—"కృష్ణమోహన్!" అన్నాడు.

"చాలా బావుంది మీ పేరు."

"థాంక్యూ! ఇంకో విషయం మీరు గుర్తించారా! మనిద్దరి పేర్లకు మంచి అనుబంధం ఉంది."

"అనుబంధమా? ఏమిటది?" ఆమె కావాలని అడిగిందో — తెలియక అడిగిందో అతనికి బోధపడలేదు.

అతనికి సమాధానం ఏమి చెప్పాలో తోచలేదు కొంతసేపు.

"శ్రీకృష్ణుడికి పదహారు వేలమంది భార్యలున్నా సత్యభామ అంటే అతనికి చాలా ప్రీతి. ఆమె వాక్కు అతనికి వేదవాక్కు. ఆమెకోసం అతను యుద్ధాలు చేశాడు. ఆమె కోపానికి గురిఅయి తన్నులు తిన్నాడు. అయినా సత్యభామ అంటే కృష్ణమోహనుడికి ప్రాణం! వాళ్ళ ప్రేమ అజరామరంగా వుంటుంది" అన్నాడు.

"మీరు బాగా మాట్లాడతారండి" అంటూ నవ్వింది ఆమె.

ఆ నవ్వు చాలా అందంగా వుంది.

"మీరు చాలా అందంగా నవ్వుతారండీ! త్రేతాయుగంలోకి ఆ సత్యభామ కూడా అచ్చం ఇలాగే నవ్వి వుంటుంది. అందుకే ఆ కృష్ణమోహనుడికి అంత ప్రేమ ఆవిడ మీద."

"కలియుగంలోని ఈ సత్యభామ నవ్వు ఈ కృష్ణ మోహన్ కి కూడా నచ్చిందని అర్థం అవుతుంది. యామ్ ఐ కరెక్టు!" సత్యభామ అతని కళ్ళలోకి చూస్తూ అన్నది.

"యూ ఆర్ హండ్రెడ్ పర్సెంట్ కరెక్టు! సత్యభామ నవ్వే కాదు, సత్యభామ హొయలు, సొంపు, అన్నీ నచ్చాయి. కానీ సత్యభామకు ఈ కృష్ణమోహన్ నచ్చాడో లేదో!" ఆర్తోక్తిలో ఆగిపోయాడు.

సత్యభామ సిగ్గుపడింది.

మామూలుగా కాదు, చాలా అందంగా సిగ్గుపడింది. అలా సిగ్గుపడడం అందరికీ చేతకాదు.

"అబ్బ సిగ్గుపడినా ఎంత అందమో!" అనుకొని,

"సిగ్గుపడితే లాభం లేదండీ....మీ అభిప్రాయం చెప్పండి!" అన్నాడు.

ఆమె విశాలమైన కళ్ళను పైకెత్తి అతనివైపు చూసి "ఐ లవ్ యూ!" అన్నది.

కృష్ణమోహన్ ఆనందంతో ఏనుగు నెక్కినట్లు సంబరపడ్డాడు.

"నా జన్మ ధన్యమైంది" అంటూ ఆమెను కసిగా ముద్దుపెట్టుకున్నాడు.

అనుకోని ఆ సంఘటనకు ఆమె బిత్తరపోయింది.

కొన్ని క్షణాల తర్వాత తేరుకొని నవ్వింది.

కృష్ణమోహన్ కి మరింత ధైర్యం వచ్చింది.

లేచి ఆమెను కౌగలించుకోబోయాడు.

ఆమె సున్నితంగా వారించింది.

"ఎందుకలా భయపడతావు. నిన్ను పెళ్ళిచేసుకుంటాను" ఏకవచనంలోకి దిగాడు.

"పెళ్ళా? అదెందుకులెండి! మనిద్దరం ఒకర్ని చూసి ఒకరం ఆకర్షితులయ్యాం, మన ఇష్టమున్నంత కాలం కలిసి వుందాం. ఆ తర్వాత విడిపోదాం!"

కృష్ణమోహన్ తన చెవులను తానే నమ్మలేకపోయాడు. తను అడగకముందే వివాహం ప్రసక్తి తీసుకొస్తుంది అనుకున్నాడు. కానీ—ఇలా స్వేచ్ఛాజీవిలా మాట్లాడుతుంది అనుకోలేదు.

"నేను నిజంగానే నిన్ను పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను. బహుశ నా గురించి తెలియదేమో

పాతిక లక్షల ఆస్తికి నేనొక్కడినే వారసుడిని. ఆ ఆస్తినంతా మనం ఆనందంగా అనుభవించవచ్చు" అన్నాడు ఆశగా ఆమెవైపు చూస్తూ.

"చూడండి కృష్ణమోహన్ గారు, నాకు పెళ్ళంటే అసహ్యం. ఎందరో నన్ను పెళ్ళి చేసుకోవడానికి ముందుకొచ్చారు. నేను తిరస్కరించాను. కావాలంటే మనిద్దరం కొంతకాలం ఆనందంగా గడుపుదాం. లేదా—మీ దారి మీది—నా దారి నాది" నిష్కర్షగా చెప్పేసిందామె.

"రైట్, అలాగే కానిద్దాం!" అంటూ మళ్ళీ ఆమెను దగ్గరకు తీసుకోబోయాడు.

సత్యభామ వారిస్తూ—"పిరియడ్ నడుస్తోంది" అని నవ్వింది.

"ఆల్ రైట్! పిరియడ్ కంప్లీట్ అయ్యాకే నిన్ను ముట్టుకుంటాను" అన్నాడు విచారంగా.

రెండు క్షణాల నిశ్శబ్దం.

"అన్నట్లు ఈ ఇంట్లో ఎవ్వరూ లేరా? అమ్మా... నాన్నా...."

"అంతా వూళ్ళో వుంటారు. నేను ప్రయివేటు ఫర్మ్‌లో స్టెనోగా పనిచేస్తూ—నెలకు కొంత డబ్బు మా వాళ్ళకు పంపిస్తూ వుంటాను."

"అలాగా! మరి నా గురించి నీకు తెలుసుకోవాలని లేదా?"

"మీ గురించి నాకు తెలుసు."

"నా గురించి తెలుసా?" అతను ఆశ్చర్యపోయాడు.

"ఎలా తెలుసు?" మళ్ళీ అడిగాడతను.

"మీ ఫాదర్ వెంకటేశ్వర్రావుగారు, పొగాకు

వ్యాపారం చేస్తుంటారు. మీరు వారికి ఏకైక పుత్రులు. యామ్ ఐ కరెక్ట్."

"అరె, మీకెలా తెలుసు!" అతను మళ్ళీ ఆశ్చర్యపోయాడు.

"ఎలా తెలుసుకున్నానో చెప్పండి చూద్దాం!"

అతను కొంచెంసేపు ఆలోచించి — "ఊహుఁ! నే చెప్పలేను, మీరే చెప్పండి!'' అన్నాడు.

సత్యభామ నవ్వి-"ఇందాక రాధ చెప్పింది!" అన్నది.

"అరె, ఆ విషయం నాకు తట్టనేలేదు" అంటూ అతనూ శృతి కలిపాడు.

రెండు క్షణాల నిశ్శబ్దం. అతనికి ఇంకా ఏం మాట్లాడాలో తోచలేదు.

"మరి నే వెళ్ళిరానా!"

"మంచిది. మళ్ళీ ఎప్పుడు వస్తారు."

"మీరు ఎప్పుడు రమ్మంటే అప్పుడే వస్తాను. ఒకవేళ మీరు ఈ రాత్రి ఇక్కడే వుండిపొమ్మన్నారనుకోండి. ఇక్కడే వుండిపోతాను" అంటూ నవ్వాడు.

"అబ్బ! ఎంతాశ! నేను అలా అననులెండి! రేపు సాయంత్రం 6 గంటలకు రండి!"

"ఓ.కే. గుడ్ నైట్. రేపు సాయంత్రం ఆరుగంటలకు వస్తాను" అంటూ స్కూటర్ స్టార్టుచేసుకొని వెళ్ళిపోయాడు.

4

స్కూటర్ రివ్వున దూసుకుపోతోంది.

కృష్ణమోహన్ సత్యభామ గురించి ఆలోచిస్తున్నాడు. అతనికి సత్యభామమీద కోపంగా వుంది. రేపటికి వాయిదా వేసింది. తనకు స్త్రీ సుఖం దొరకని రోజు అసలు నిద్ర రాదు. ఇవేళ సత్యభామకు గాలం వేద్దామనుకుంటే

అస్సలు కుదర లేదు.

కృష్ణమోహన్ మరొక స్త్రీ గురించి ఆలోచిస్తూ స్కూటర్ పోనిస్తున్నాడు.

గీత వాళ్ళ పొగాకు కంపెనీలో టైపిస్టుగా పని చేస్తోంది. ఆమెకు పెళ్ళి అయ్యింది. కానీ — భర్త యెక్కడో వైజాగ్‌లో ఒక పెట్రోలు బంకులో గుమాస్తాగా పనిచేస్తున్నాడు. వాళ్ళ మధ్య యింటర్ కోర్సుకు యెలాగు అవకాశంలేదు కాబట్టి—కరస్పాండెన్స్ కోర్సు నడుస్తుంది. ప్రస్తుతం ఆమెను వలలో వేసుకోవడం తేలిక.

ఎర్రమంజిల్ కాలనీలో వున్న గీత ఇంటిముందు స్కూటరు ఆపాడు కృష్ణమోహన్.

తలుపు వేసి వుంది. లోపలినుంచి సన్నగా సితార్ వాయిద్యం వినిపిస్తోంది రేడియోలోనుంచి.

కృష్ణమోహన్ తలుపు తట్టాడు.

రెండు నిమిషాల తర్వాత తలుపులు తెరుచుకున్నాయి.

ఎదురుగా గీత నిద్రకళ్ళతో వుంది.

అప్పుడు సమయం రాత్రి 9 దాటింది.

కృష్ణమోహన్‌ను చూసి ఆశ్చర్యపోయింది.

"ఏమిటి ఇంత రాత్రప్పుడు వచ్చారు."

"కొంచెం పనుండి వచ్చాను."

"లోనికి రండి!"

ఇద్దరూ లోనికి వెళ్ళారు.

అది నాలుగు గదుల క్వార్టరు. రెండు గదుల్లో ఇంటి ఓనరువాళ్ళు వుంటున్నారు. మిగతా రెండు గదుల్లో గీత వుంటోంది. ముందుగది డ్రాయింగ్ రూం కం బెడ్ రూంగా వెనుక గది కిచెన్ రూం, సామానులు పెట్టుకోవడానికి

వినియోగించుకుంటోంది.

"కూర్చోండి!" అంటూ ఈజీచయిర్ చూపించింది.

కృష్ణమోహన్ కూర్చున్నాడు.

అతను గదినంతా పరిశీలగా చూస్తూ — "మీ గది చాలా బావుందండి!" అంటూ మెచ్చుకున్నాడు.

"ఈ గదిలో ఏముందని బావుండడానికి" అంటూ తియ్యగా నవ్విందామె.

"నిజం చెప్పాలంటే — గదిలో చెప్పుకోతగ్గ వస్తువులు ఏమీ లేకపోయినా — వున్న వస్తువులను అందంగా పేర్చుకోవడంలో మీ కళా ప్రతిభ గోచరిస్తోంది."

"థాంక్యూ. ఫర్ యువర్ కాంప్లిమెంట్" అన్నది.

రెండు క్షణాలు వాళ్ళమధ్య నిశ్శబ్దం రాజ్యమేలింది.

తన బాస్ కొడుకు ఇంత రాత్రప్పుడు తన గదికి ఎందుకొచ్చాడోనని ఆమె పరి పరి విధాల ఆలోచిస్తూ కూర్చుంది. వుండబట్టలేక ఆమె అదే విషయాన్ని అడిగింది.

కృష్ణమోహన్‌కు సమాధానం ఏం చెప్పాలో అర్థం కాలేదు. కానీ తన రాకకు కారణం ఏదో ఒకటి చెప్పుకోవాలి. అతనికి చటుక్కున ఒక ఆలోచన ఉదయించింది.

"అర్జంటుగా కొన్ని పేపర్స్ టైపు చేయించాల్సిన పని పడింది. మీరు ఇప్పుడు ఆఫీసుకు వచ్చినా సరే, లేదా మీ బీరువా తాళాలు ఇచ్చిన సరే, టైపు మిషను బయటికితీసి నేనే టైపు చేసుకుంటాను" అన్నాడు.

తన రెండేళ్ళ సర్వీసులో ఇంత రాత్రప్పుడు ఇంటికి వచ్చి టైపు చేయమని అడగడం ఇదే ప్రథమం. నిజంగానే ఆఫీసులో పని ఉందా! లేక కల్పితమా? గీత ఆలోచిస్తూ కూర్చుంది.

సీత మౌనంగా వుండటం గమనించి "ఏమిటి, మౌనంగా వుండిపోయారు" అన్నాడు కృష్ణమోహన్.

ఆమె నవ్వి — "ఆఫీసుకు రావటమా? లేక తాళం చేతులు ఇచ్చి పంపడమా? అనే విషయం గురించి ఆలోచిస్తున్నాను" అంది.

"మీ ఇష్టం—మీరు వస్తే మళ్ళీ మిమ్మల్ని ఇంటివద్ద దింపి వెళతాను. ఆలోచించుకోండి!" అన్నాడు.

ఆమె ఓ పదిక్షణాల తర్వాత — చటుక్కున లోనికి వెళ్ళి-చేతిలో తాళం చెవులతో తిరిగి వచ్చింది. "ఇదిగో, ఆఫీసు బీరువా తాళం చేతులు" అంటూ అతని చేతికి అందించింది.

కృష్ణమోహన్ మారు మాట్లాడకుండా తాళం చేతులు తీసుకున్నాడు.

రెండు క్షణాల తర్వాత—

"నేను మీతో ఒక విషయం గురించి మాట్లాడుదామనుకుంటున్నాను. మీరు నాకొక పదినిమిషాలు టైం స్పేర్ చేయగలరా?" అన్నాడు.

ఆమె నవ్వి—"పదినిమిషాలేం ఖర్మ, గంట టైము తీసుకోండి! నాకేం అభ్యంతరంలేదు" అన్నది.

కృష్ణమోహన్ ఏదో చెప్పడానికి ప్రయత్నించాడు. కానీ—అతని నోట్లోనుంచి మాట బయటికి రాలేదు. ఆ విషయం చెప్పడానికి అతను భయపడుతున్నట్లు కనిపించాడు.

"పర్వాలేదు చెప్పండి!" అంటూ ఆమె ప్రోత్సహించింది. అలా అననైతే అన్నది కానీ—అతనినుండి యెటువంటి విషయం వినవలసి వస్తుందోనని ఆమెకు భయంగానే వుంది.

"ఐ లవ్ యూ" అన్నాడు ఎలాగో ధైర్యం చేసుకొని. ఎంతో మెల్లగా పలికాడు.

ఆ మాట వినగానే ఆమె ముఖం కందగడ్డలా తయారయ్యింది.

ఆమె ముఖంలో మారుతున్న భావాలను గమనించి కృష్ణమోహన్ జంకాడు. ఆమె ఏదైనా మాట్లాడుతుందేమోనని ఎదురు చూశాడు. కానీ—ఆమె మౌనంగా వుండిపోయింది.

"గీతగారు, నేను సిన్సియర్‌గా చెప్తున్నాను. మన కులాలు వేరు కావచ్చు—అయినా నేను మిమ్మల్ని పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను. ఈ విషయంలో మీ సమ్మతి కొరకు ఎదురుచూస్తున్నాను."

ఈ మాట వినగానే గీత నిశ్చేష్టురాలు అయింది. కొన్ని క్షణాల తర్వాత తేరుకొని "మీరు ఒక విషయం మరిచిపోతున్నారు. ఐయామ్ ఎ మ్యారిడ్ వుమన్. నాకు పెళ్ళయిపోయింది. పెళ్ళయిన ఒక స్త్రీని పట్టుకొని పెళ్ళి చేసుకుంటానని అడగవచ్చా!"

"ఆఫ్‌కోర్స్! అదీ తప్పేననుకోండి! కానీ — నా మనసులో ఉదయించిన మాట నేను మీకు ఫ్రాంక్‌గా చెప్పాను."

ఆమె తల వంచుకొని ఆలోచిస్తూ కూర్చుంది.

"మీకు పెళ్ళయిందన్న మాటేగాని — మీరు మీ భర్తతో ఏం సుఖపడ్డారు. అతను ఎక్కడో వైజాగ్‌లో పనిచేస్తున్నాడు. అతను అక్కడ ఉద్యోగం వదిలిపెట్టి మీ దగ్గరకు రాలేదు. మీరు ఇక్కడ ఉద్యోగం వదిలిపెట్టి అతని దగరికి వెళ్ళలేరు. అతను కొన్నాళ్ళు సెలవు పెట్టి మీదగ్గరికి రావడం మీరు కొన్నాళ్ళు సెలవు పెట్టి—

అతని దగ్గరికి వెళ్ళడం - ఏదో కొన్నాళ్ళు అక్కడ ఉండటం — అందులో ఏం తృప్తి వుంది చెప్పండి!" కాస్సేపాగి ఆమె ముఖంలోకి చూశాడు.

ఆమె మౌనంగా తలవంచుకొని కూర్చొని ఆలోచిస్తోంది.

"అంచేత — మీరు నన్ను పెళ్ళిచేసుకోవడానికి ఒప్పుకోండి! ఇక మిగిలింది మీ భర్తగారి విషయం. మీరు ఇక్కడ వుండటంవలన అతను ఈ పాటికి ఎవతెనో వుంచుకొని కాలం గడుపుతూ వుండివుంటాడు. మీ సంపాదన, మీ శరీరం తప్ప మీ బాధలను, భయాలను, కష్టాలను, కన్నీళ్ళను గురించి పట్టించుకొని ఆ మగాడు వున్నా వూడినా ఒకటే!"

తన భర్త నిజాయితీమీద తనకు ఇంతవరకు అనుమానం కలగకపోవడం ఆశ్చర్యమే అనిపించింది. అతనలా అనడంతో కొద్దిగా అనుమానం మొలకెత్తింది.

"అంటే మీ ఉద్దేశ్యం, మావారు అక్కడ ఎవతెనో వుంచుకొని కాలం గడుపుతున్నారంటారా?"

"ఇట్ మైట్ బీ పాసిబుల్! వయస్సులో వున్న వాళ్లు కోరికలను చంపుకొని—ఎంతకాలం వుంటారు చెప్పండి! పరిస్థితి అలా వుంది కాబట్టి సబ్‌స్టిట్యూట్ అరేంజ్‌మెంట్ చేసుకుంటారు. ఇందులో ఆశ్చర్యపడాల్సినది ఏమీ లేదు. కనుక ...."

గీత ఆలోచిస్తూ కూర్చుంది. తనకు చాలామంది మగవాళ్ళు ఎదురయ్యారు. అందరూ తనను వాడుకోవడానికి చూసిన వాళ్ళేకానీ — ఇలా పెళ్ళిచేసుకుంటాను అని ముందుకు వచ్చినవాడు ఇతనొక్కడే! ఆ చేసుకుంటాను

అనే మాటేదో తన పెళ్ళికాకముందు చెప్పివుంటే— ఎంత బావుండేది. ఇప్పుడు తినకెన్ని ప్రాబ్లమ్స్.

"కృష్ణమోహన్ గారు! నేను ఈ విషయం గురించి బాగా ఆలోచించుకోవాలి. నేను నెలరోజుల టైం తీసుకుంటాను. ఆ తర్వాత ఏ విషయమైనదీ చెప్తాను" అన్నది.

కృష్ణమోహన్ ఆమెవైపు ఆశగ చూశాడు. కానీ— లాభం లేకపోయింది. అప్పటికే గీత గడియారం చూడటం మొదలుపెట్టింది. అప్పటికీ అతను కదలకపోయేసరికి—

"అరే! ఏవో అర్జంటు కాగితాలు టైపు చేసుకోవా అన్నారు కదా, మరిచిపోయారా?" అంటూ గుర్తుచేసింది.

"ఓ కరక్టేనండి! బాగా గుర్తుచేసారు. వస్తాను" అంటూ లేచాడు.

ఆమెకూడా లేచి—గుమ్మంవరకు సాగనంపింది.

కృష్ణమోహన్ తన స్కూటర్ను స్టార్ట్ చేసి పెదవి విరుచుకుంటూ ముందుకు సాగిపోయాడు.

ఈ రోజు తను ఉపవాసం పడుకోక తప్పదేమోనని ఆలోచిస్తూ వెళుతున్నాడు.

అప్పుడు అతనికి శారద గుర్తొచ్చింది.

5

శారద అతని చిన్ననాటి స్నేహితురాలు. చాలా అందంగా వుంటుంది.

శారద వాళ్ళ ఫాదర్ రఘురామయ్యగారు ఏ.జి. ఆఫీసులో సెక్షన్ సూపరింటెండెంట్ గా పని చేసేవారు. క్లాసులో పోటీపడి చదవడం—ఇంటికొచ్చాక—వాళ్ళింట్లోనే కలసి లెక్కలు చేయడం, కథలు చెప్పుకోవడం అల్లరి చేస్తుండేవాడు.

అప్పుడు అతని వయస్సు 11 సంవత్సరాలే అయినా— పెద్దయ్యాక శారదను పెళ్ళి చేసుకోవాలనే వూహ ఉండేది. శారదకు కూడ ఆదే అయిడియా కలిగించడం కోసం అనేక ప్రయత్నాలు చేసేవాడు. ఓ సారి, అతను పెద్దయ్యాక తామిద్దరం ఎంచక్కా పెళ్ళి చేసుకుందామా? అని అడిగితే—'ఓ' అని తల కూడా ఊపింది.

కాలగమనంలో వాళ్ళు హైద్రాబాదు నుండి ట్రాన్స్ఫర్ అయిపోవడం శారద ఒక మిలిట్రీ ఆఫీసర్‌ను పెళ్ళి చేసుకోవడం—ఇద్దరు పిల్లలకు తల్లి కావడం, కొన్నాళ్ళ క్రితం మళ్ళీ హైద్రాబాదులో సెటిల్ కావడం జరిగింది. కానీ ఆమె భర్త ప్రస్తుతం యెక్కడో బార్డర్ ఏరియాలో ఉంటున్నాడు. శారద ప్రస్తుతం తన ఇద్దరు పిల్లలను చదివిస్తూ—బంజారాహిల్స్‌లో ఉంటుంది.

ఇంతకు మునుపు రెండు మూడుసార్లు శారద యింటికి వెళ్ళాడు. అప్పుడు తన పెళ్ళి కెదిగిన చెల్లాయికొరకు యెక్కడైనా మంచి సంబంధం చూడమని అడిగింది. ఇన్‌డైరెక్టుగా తనను చేసుకోమంటుందేమోనని అతనికి స్ఫురించింది.

శారద తనంటే యిప్పటికీ యెంతో యిష్టాన్ని కనబరుస్తోంది. ఆమె దగ్గరికి వెళ్తే—ఏమైనా ఫలితముంటుందేమోనని వూహించి—స్కూటర్‌ను బంజారాహిల్స్‌వైపు పోనిచ్చాడు.

రాత్రి పది గంటలు!

కృష్ణమోహన్ తన స్కూటర్‌ను శారద యింటి ముందు ఆపాడు. ఇంట్లో యింకా లైట్లు వెలుగుతూనే వుంది.

గేటు తెరుచుకొని వెళ్ళి — కాలింగ్ బజర్ నొక్కాడు. నిమిషం తర్వాత తలుపులు తెరుచుకున్నాయి.

శారద నైట్ డ్రెస్‌లో వుంది. చేతిలో ఏదో పుస్తకం ఉంది. బహుశా చదువుకుంటూ కూర్చుని ఉంటుంది. కృష్ణమోహన్‌ను చూడగానే—"ఓ. నువ్వా? రారా!!" అంటూ లోనికి ఆహ్వానించింది.

"హౌ ఆర్ యూ?" అంటూ పరామర్శించాడు కృష్ణమోహన్.

"ఫైన్, థ్యాంక్యూ!" అన్నది శారద.

పలుచటి నైట్ డ్రెస్‌లో శారద అప్సరసలా కనిపిస్తోంది. లోపలి బ్రా, పచ్చగా ఉన్న ఇతర అవయవాలు, ఎత్తయిన వక్షోజాలు అతన్ని కవ్విస్తున్నాయి. అంతకు మునుపే స్నానం చేసి—విరబోసుకున్న అందమైన పొడవాటి జుట్టు ఆమెకు వింత అందాన్ని తెచ్చిపెడుతున్నాయి.

ఆడదాని పొందుకోసం తను ఈ రోజు వూరంతా తిరిగాడు. తన దురదృష్టమేమో గానీ—ఎవ్వరూ తనను కరుణించలేదు. శారద తనను కరుణిస్తే—నిజంగా తన జన్మ ధన్యమైనట్లే! అబ్బ, యెంత అందమో! పాలరాతి బొమ్మలా వుంది.

కృష్ణమోహన్ ఆమె అందాన్ని చూసి తన్మయత్వం పొందుతున్నాడు.

"ఏమిటి అలా చూస్తూ నిల్చుండిపోయావు. కూర్చో!" అంటూ సోఫా చూపించింది.

కృష్ణమోహన్ మారు మాట్లాడకుండా కూర్చున్నాడు.

తను ఇంత రాత్రి శారద యింటికి ఎందుకొచ్చినట్లు? కారణం తనకు తెలుసు. కానీ—శారదకు ఏం చెప్పాలి. ముందు తను యెందుకొచ్చాడో—యేదో ఒక సాకు చెప్పాలి.

"ఇక్కడే బంజారాహిల్స్‌లో ఒక ఫ్రెండింటికి వచ్చాను. దారిలోనే మీ యిల్లు. పలకరించి పోదామని వచ్చాను."

"ఇన్నాళ్ళకు గుర్తుకు వచ్చావన్నమాట" నవ్వింది.

"ఇంట్లో ఎవ్వరూ లేరా?"

"పిల్లలు నిద్రపోతున్నారు."

"మీవారు ఇంకా రాలేదా?"

"వచ్చే నెలలో వస్తానని రాశారు."

"ఒక్కదానివి యెలా వుండగలుగుతున్నావు. మీ సిస్టర్‌ను గానీ—మదర్‌ను గానీ ఇక్కడికి పిలిపించుకో కూడదు."

సమాధానం చెప్పకుండా నవ్వింది.

"నవ్వుతావేమిటి...."

"మీ సూచన బాగానే ఉంది. పరిశీలిస్తాను" అంటూ మళ్ళీ నవ్వింది.

ఆమె నవ్వులో—తానేమైనా చిన్న పిల్లా—చితక పిల్లా తోడు లేకుండా తాను ఉండగలననే ధీమా కనిపించింది.

"నేను నిన్నొక విషయం అడగాలని చాలా కాలంగా అనుకుంటున్నాను" అంటూ ఆగాడు.

"అడుగు!" అన్నది.

శారద ముఖంలో యెలాంటి భావం పలుకలేదు. అతను ఏ విషయం అడిగినా వినడానికి సిద్ధంగా ఉన్నట్లు

కనిపించింది.

"నే నడగబోయేది చాలా నూటి ప్రశ్న. నువ్వు యేమీ అనుకోనంటే నే ప్రొసీడ్ అవుతాను" అన్నాడు.

శారద నవ్వుతూ తల ఆడించింది.

"నీ భర్త సంవత్సరానికి పదినెలలు నీకు దూరంగా ఎక్కడో ఉంటాడు కదా, ప్రకృతిసిద్ధమైన కోరికలను నువ్వు ఎలా అణుచుకోగలుగుతున్నావు?" అని రకీమని అడిగేశాడు.

అలాంటి ప్రశ్న అడుగుతాడని ఎదురుమాడని శారద ముఖంలో చాలా వేగంగా భావాలు మారిపోయాయి. అవమానంతో ఆమె ముఖంలో విషాద ఛాయలు ఆవరించాయి. కళ్ళు వర్షించడానికి సిద్ధమయ్యాయి. ముక్కు పుటాలు సన్నగా వణికాయి. ఆమె కృష్ణమోహన్ ముఖంలోకి నూటిగా చూడలేక చటుక్కున తల వంచుకున్నది.

ఆమె తేరుకోవడానికి దాదాపు రెండు నిమిషాలు పట్టింది.

శారద చాలా సెన్సిటివ్ అని కృష్ణమోహన్‌కు తెలుసు. తను ఈ ప్రశ్న అడిగితే అవమానభారంతో కుంచించుకు పోవడానికి ఆస్కారముంది—అని కూడా తెలుసు. కానీ ఆమె బాధపడినా — మరోలా ఫీల్ అయినా అతనికి అనవసరం. తనకు కావల్సింది ఆమెను తన మార్గంలోకి మళ్ళించుకోవడం. దానికోరకు అతను ఎంతమాటైనా అనడానికి సిద్ధమయ్యాడు.

శారద మాట్లాడడానికి ఉద్యుక్తురాలై —గొంతు సవరించుకుంది.

"నా పర్సనల్ మ్యాటర్ గురించి నీకనవసరం, అని

నేను అనగలను. కానీ—నువ్వు నా ఫ్రెండ్‌వి కాబట్టి నీ ప్రశ్నకు నేను అలా పెడసరంగా సమాధానం ఇవ్వదల్చుకోలేదు.

నువ్వన్నట్లు ఆయన సంవత్సరానికి రెండు నెలల మాత్రం నన్ను అలరించడానికి వస్తారు. నిజానికి ఆ ఒక్క రెండు నెలల అనుభవపు తీపి గురుతే నా జీవితాంతం నన్ను నడిపించగలిగే శక్తి వున్నది. అటువంటిది-ఆయన ప్రతి సంవత్సరం నా కోసం వస్తారు. తీపిగురుతులను నెమరువేసుకుంటూ ఆయన కొరకు పదినెలలు తేలికగా నిరీక్షించగలను. ఇది నాకొక పెద్ద ప్రాబ్లం అనిపించదు."

కృష్ణమోహన్ నవ్వాడు.

"ఇది నేనడిగిన ప్రశ్నకు సరిఅయిన సమాధానంకాదు. నువ్వేదో కవిత్వపు మాటలు చెప్తున్నావు. మూడు పూటలా ఉప్పు, కారం తినే మనిషివి నువ్వు. ప్రకృతి సిద్ధమైన కోరికలను ఎలా అణుచుకోగలుగుతున్నావు?"

శారదకు కోపం వచ్చింది.

"అంటే నీ ఉద్దేశ్యం, నేనెవరినైనా ఉంచుకున్నాననా?" పెద్దగా అరిచింది.

"అబ్బబ్బే! నా ఉద్దేశ్యం అదికాదు. అలాంటి పని నువ్వు ఎందుకు చెయ్యకూడదూ అని!"

"చూడు మిస్టర్ కృష్ణమోహన్! నువ్వు ఒక స్నేహితురాలికి ఇవ్వవలసి నటువంటి సలహా ఇదేనా? నువ్వు నా స్నేహితుడివి అని చెప్పుకోవడానికి సిగ్గుపడుతున్నాను."

"ఇందులో తప్పేముంది. ఎంతమంది అలా, చెయ్యాడం లేదు. అదీగాక నీ భర్త అక్కడ పవిత్రంగా ఉంటున్నాడని సర్టిఫై చెయ్యగలవా?"

"అతను పవిత్రంగా ఉండనీ ఉండకపోనీ! భారత స్త్రీకి ఆదర్శం, సీతా, సావిత్రీ, అనసూయవంటి ఎందరో మహాపతివ్రతలు. అటువంటి వారికే మన సమాజంలో గౌరవ మర్యాదలు ఉంటాయి" ఆవేశంగా అన్నది.

కృష్ణమోహన్ తేలిగ్గా కొట్టివేస్తూ-"గౌరవమర్యాదలు ఉంటాయి అని నువ్వు అనుకుంటున్నావు. కానీ — నీ వెనుక లోకం ఏమనుకుంటుందో నీకేమైనా తెలుసా? మీ యింటికొచ్చే ప్రతి మగవాడితో నీకు సంబంధం వుందని చిలువలు పలువలుగా చెప్పుకుంటోంది."

ఆమె నిర్ఘాంతపోయింది. అతను చెప్పేది నిజమేనా? లేక కథలు అల్లుతున్నాడా?

శారద ముఖ కవళికలను గుర్తించి — "ఏ గౌరవ మర్యాదలకోసమైతే — నీ యవ్వనాన్ని అడవిగాచిన వెన్నెల చేస్తున్నావో, ఆ గౌరవమర్యాదలే నీ వెనుక సర్వనాశనం అయిపోతున్నప్పుడు — నువ్వు స్వేచ్ఛా పంథాను అనుసరించడంలో తప్పేంలేదని నేనంటాను."

శారద కొంచెంసేపు మౌనందాల్చి—కృష్ణమోహన్ అలా వక్రంగా యెందుకు మాట్లాడుతున్నాడో ఆలోచించడం మొదలుపెట్టింది. ఒక వేళ అతను తనను కోరుతున్నాడా? బహుశా కావొచ్చు. అదేదో తేల్చుకోవాలనుకుంది.

"నీ అభిప్రాయం ఏమిటో నా కర్థమైంది. నేను నీ ఉంపుడుగత్తెగా మారిపోవాలనేగా, నువ్వు ఇదంతా మాట్లాడుతోంది!" అంది కసిగా.

"ఛ ఛ! నువ్వు తప్పుగా అర్థంచేసుకుంటున్నావు. నేను అడిగితే—నిన్ను ఉంపుడుగత్తెగా ఉండమని ఛస్తే అడగను. ధైర్యం ఉంటే—నన్ను పెళ్ళిచేసుకోవడానికి

ఒప్పుకో, తాళి కట్టేస్తాను అంటావు" అన్నాడు తేలిగా తీసుకుంటూ.

హుం! తనను పెళ్ళిచేసుకుంటాను అని ఎంత తెలివిగా అడిగాడు. అయినా అతనికిదేం బుద్ధి. పెళ్ళిచేసుకోవాలంటే అతనికి అమ్మాయిలే కరువయ్యారా? పెళ్ళయిన దాన్ని పట్టుకొని— పెళ్ళి చేసుకుంటాను అనడమేమిటి?

"సారీ కృష్ణా! నువ్వు అలాంటి ఆశలు ఏమీ పెట్టుకోకు!" అంటూ ఆవలించి గడియారం చూసుకుంది.

రాత్రి పదిన్నర దాటింది.

తను వెళ్ళిపోవడానికి ఆమె యెదురుచూస్తున్నట్లు అర్థం చేసుకున్నాడు కృష్ణమోహన్.

వ్యవహారాన్ని శృతిమింపజేసి—రాగాన పడేద్దామనుకున్నాడు. కానీ—శారద తన వ్యవహారాన్ని ఆదిలోనే అంత మొందింపజేసింది. అందుకు ఎంతో విచారించాడు.

సంభాషణను పొడిగించి — ఇంకాస్సేపు అక్కడే వుండడానికి ప్రయత్నించి విఫలుడు అయ్యాడు. ఇక గత్యంతరంలేక వెనుదిరిగాడు.

ఈ రోజు తను చేసిన ప్రయత్నాలన్నీ వమ్ము అయినందుకు—తీరిగ్గా కూర్చొని కాస్సేపు విచారించి—బాగా మందుకొట్టి పడుకున్నాడు.

7

ఉదయం తొమ్మిది గంటలు.

కృష్ణమోహన్ ఇంకా నిద్రలేవలేదు.

"కృష్ణా .... ఒరే కృష్ణా .... తొమ్మిదయింది. ఇంకా నిద్రపోతున్నావా? లే!" అంటూ అతని తల్లి కమలమ్మ నిద్రలేపింది.

అతను కళ్ళు నులుముకుంటూ నిద్రలేచాడు,

కృష్ణమోహన్ స్నానంచేసి, 'టీ' త్రాగుతూ పేపర్ చదువుతూ కూర్చున్నాడు.

నిన్నంతా తనుచేసిన వివిధ ప్రయత్నాలు గుర్తొచ్చి నవ్వుకున్నాడు. అతనికి సత్యభామ గుర్తొచ్చింది ఆమె ఇవేళ తనను వాళ్ళింటికి రమ్మని ఆహ్వానించింది. ఇవేళ తనకు వేరే పనేమిలేదు, సాయంత్రం యెప్పుడు అవుతుందా అని ఎదురుచూస్తూ కూర్చోవడం తప్ప. కాల క్షేపంకోసం ఏదో మేగజైన్ తిరిగేస్తూ కూర్చున్నాడు.

అప్పుడే పోస్టుమెన్ వచ్చాడు.

"సార్, మీకు రిజిష్టర్ పోస్టు వచ్చింది!" అంటూ ఒక లావుపాటి కవరు చేతికి అందించి — తనవద్ద వున్న లిస్టులో కవరు ముట్టినట్టుగా సంతకం చేయించుకొని వెళ్ళి పోయాడు పోస్టుమెన్.

ఆ కవరు ఎక్కడినుండి వచ్చిందా? అని అడ్రసు కేసి చూశాడు. అది ఒక ప్రముఖ వారపత్రికనుండి వచ్చింది.

పత్రికవాళ్ళు ఆ కవరు తనకెందుకు పంపించారో అర్థం అయిన తర్వాత "అబ్బా! రెస్పాన్స్ బాగానే ఉందే!" అని నవ్వుకున్నాడు.

ఆత్రంగా కవరు చింపి చూశాడు.

అందులో డజను వరకు రకరకాల ఎన్వలప్‌లు ఉన్నాయి.

కృష్ణమోహన్ నెలరోజుల క్రితం ఆ పత్రికలోని వివాహ ప్రకటనల్లో తన పేరు ప్రకటించాడు. అందులో అతను కొంత ఫాల్స్ ఇన్ఫర్మేషన్ ప్రకటించాడు.

ప్రభుత్వోద్యోగం చేస్తూ — నెలకు వెయ్యి రూపాయలు సంపాదించుకుంటున్న 25 ఏళ్ళ యువకునకు—అందమైన యువతి కావలెను. ఏ

కులమైనా—ఏ మతమైనా అభ్యంతరం లేదు. విశాలభావాలు కలిగి ఉండవలెను. ఆసక్తి కల వారు బాక్స్ నెంబరు 376 కు వ్రాయండి. ఫోటో తప్పనిసరిగా జత చేయాలి."

అదీ ప్రకటన.

పత్రికవాళ్ళు యిచ్చిన బాక్స్ నెంబర్ కు వచ్చిన ఉత్తరాలన్నీ వాళ్ళు తిరిగి కృష్ణమోహన్ కు పంపించారు.

కృష్ణమోహన్ ఒక్కొక్క కవరే చించి—యెంతో యాంగ్జయిటీతో ఫోటోలను తిలకించాడు. మొత్తం పన్నెండు ఉత్తరాల్లో ఇద్దరు ఫోటోలు జత చేయలేదు. మిగతా 10 ఫోటోల్లో అతనికి మూడు ఫోటోలు బాగా నచ్చాయి.

ఒక ఫోటో మాత్రం చాలా అద్భుతంగా ఉంది.

ఆ అమ్మాయి ముత్యాలవంటి అక్షరాలతో చక్కగా ఒక ఉత్తరం రాసి జత చేసింది.

కింగ్స్ వే,
సికింద్రాబాదు,
2-8-84

డియర్ బాక్స్ నెంబర్ 376,

పత్రికలో మీ ప్రకటన చూసి—మీరు అడిగిన విధంగా నా ఫోటో జత చేసి పంపిస్తున్నాను. పత్రికలో మీరు ప్రకటించిన వివరాలు నాకు నచ్చాయి. ముఖ్యంగా మీరు హైదరాబాదులోనే ప్రభుత్వోద్యోగం చేస్తూ ఉండటం నాకు నచ్చింది. కారణం నేను కూడా ఇదే వూళ్ళో (సికింద్రాబాదు) ఉద్యోగస్థురాలై ఉండటం.

నాకు అనేక సంబంధాలు వచ్చాయి. కానీ—

వాళ్ళు ఆంధ్రదేశంలో వివిధ ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తూ ఉన్నవారే తటస్థించారు. ఆ సంబంధాలను ఖాయాం చేసుకుంటే — నేను ఉద్యోగం వదలిపెట్టవల్సిన అవసరమో లేక రాకపోకలు జరుపుకోవడమో చేయాలి. ఆ తతంగమంతా నాకు నచ్చక నేను వాటిని వదిలేశాను.

మీరు నాకు నచ్చారు. మిమ్మల్ని చూడక పోయినా మీరు నాకు తప్పక నచ్చుతారని— ఎందుకో నాకనిపిస్తోంది. ఇకపోతే— నేను మీకు నచ్చానో, లేదో? (ఫొటో చూడండి) ఫోటోలో కంటే నేను ఇంకా అందంగా ఉంటాను అని చెప్పుకోవడం స్వడబ్బా అవుతుందని భావిస్తే— నేను అలా రాయను.

నా గురించి టూకీగా మీకు కొంత చెప్పాలి. నేను బియస్సీ తర్వాత బి. ఎడ్. చేసి ఒక కాన్వెంట్‌లో టీచర్‌గా ఉద్యోగం చేస్తూ ఎనిమిది వందలు సంపాదించుకొంటున్నాను. నాకు వెనకా ముందు యెవ్వరూ లేరు. నేనొక అనాథను. చిన్నప్పటి నుండి అనాథ ఆశ్రమంలో పెరిగి స్కాలర్‌షిప్పులతో చదువుకొని— నా కాళ్ళమీద నేను నిలబడగలిగే స్థాయికి ఎదిగాను. నా ఆశయాలకు అనుగుణంగా నాకొక మంచి భర్త దొరకాలని నా తాపత్రయం.

ఎనీహౌ, నేను మీకు నచ్చితే— ఈ క్రింది అడ్రసుకు ఏ రోజైనా సాయంత్రం 6 గంటల

తర్వాత వస్తే — అన్ని వివరాలు స్వయంగా మాట్లాడుకోవచ్చు.

భవదీయురాలు,

సరోజ.

క్రింద అడ్రసు వ్రాసి వుంది.

ఉత్తరం అంతా చదువుతున్న కృష్ణమోహన్ కు మిగతా ఉత్తరాలు చూడాలనిపించలేదు. అంటే ఆ ఫోటోలోని అమ్మాయి. అంత నచ్చిందన్నమాట. అయినా ఆసక్తి చంపుకోలేక — వాటిని కూడా చదవడానికి ఉపక్రమించాడు.

విజయవాడ

తేది: 3-8-84

మీరు పత్రికలో వేసిన ప్రకటన చూశాను. నాకొక కూతురుంది. చాలా అందంగా వుంటుంది. మెట్రిక్యులేషన్ వరకు చదువుకుంది. కానీ—ఆమె రెండు కాళ్ళు పోలియో వచ్చి చచ్చుపడిపోయింది. కర్ర సహాయంతో అన్ని పనులు చేసుకోగలదు. ముప్ఫయి వేలవరకు కట్నం ఇచ్చుకోగలను. మీకు నచ్చితే ఉత్తరం రాయగలరు.

ఇట్లు,

వెంకయ్యనాయుడు,

విజయవాడ-10.

ఉత్తరాన్నంతా చదువుకొని నవ్వుకున్నాడు కృష్ణమోహన్.

మరో కవరు చించాడు. గులాబీరంగు కాగితంమీద ఇండియన్ ఇంకుతో రాసినట్లు నల్లని అక్షరాలు. అత్తరు పరిమళం వస్తోంది కాగితంలోనుంచి.

రాజమండ్రి
తేది: 8-8-84

ప్రకటన కర్తగారికి నమస్కారం!

పత్రికలో మీరు వేయించిన ప్రకటన చదివాను. 'అందంగా వుండి, విశాల భావాలు కలిగిన యువతి ఏ కులమైనా ఏ మతమైనా ఫర్వాలేదు' అని రాసారు. అది నాకెంతో నచ్చింది. నేను ముస్లిం యువతిని. అందంగా వుంటాను. నేను విశాల భావాలు కలదాన్నని నా గురించి నేను చెప్పుకోవడం బావుండదు. అయినా నా అలవాట్ల గురించి కొంత చెప్పితే—మీరు నన్ను తేలిగ్గా అర్థం చేసుకోగలరనే ఉద్దేశ్యంతో రాస్తున్నాను.

తెలుగులో నేను గురజాడ, శ్రీశ్రీ, చలం, బుచ్చిబాబు, రావిశాస్త్రి, రంగనాయకమ్మ, బీనాదేవి మొదలైనవారు సృష్టించిన ఉత్తమ సాహిత్యాన్నంతా చదివి వంటపట్టించుకున్నాను.

మంచి కవిత్వమన్నా, మంచి కథ అన్నా, చెవికోసుకుంటాను. అయితే నేను విధవను. నా భర్త చనిపోయాడు. ఆయన పోయిన తర్వాత వారు ఉద్యోగం చేస్తున్న ఆఫీసులోనే నాకు జూనియర్ అసిస్టెంటుగా ఉద్యోగం ఇచ్చారు.

నన్ను పెళ్ళిచేసుకోవడానికి ఎందరో ముందుకు వస్తున్నారు. అయినా వాళ్ళంతా నా భర్త తాలూకు డబ్బుకోసం, నేను చేస్తున్న ఉద్యోగం కోసమేనని అర్థం చేసుకున్నాను. అనవసరపు విషయాలు చెప్పి మీకు బోర్ కొట్టించానా?

మీనుంచి సమాధానం కొరకు వేయి కళ్ళతో

ఎదురుచూస్తూ—

భవదీయురాలు,

షాజహాన్ బేగం.

ఉత్తరం అంతా చదువుతున్న కృష్ణమోహాన్ పెదవులు దరహాసంతో కొద్దిగా విచ్చుకున్నాయి. యేదో విజయం సాధించినవాడిలా అతనిలో గర్వం పొడసూపింది. మొత్తానికి మంచి కాలక్షేపం. తను ఒకసారి రాజమండ్రి వెళ్ళి షాజహాన్‌ను చూడాలనుకున్నాడు.

7

కృష్ణమోహాన్ స్కూటర్ సత్యభామ ఇంటిముందు ఆగింది.

ధైర్యంగా వుంటుందని బాగా నే మందు పుచ్చుకొని వచ్చాడతను.

అప్పుడు సమయం రాత్రి ఎనిమిదిగంటల ముప్ఫయి నిమిషాలు.

జనరంజనిలో అమృతాంజన్ అడ్వర్ టైజ్‌మెంటు వినిపిస్తోంది.

సత్యభామ కృష్ణమోహాన్ కొరకు యెదురుచూస్తూ వాలుకుర్చీలో వాలి జనరంజని పాటలు వింటూకూర్చుంది.

"ఏ నిమిషానికి ఏమి జరుగునో ఎవరూహించెదరు?" అంటూ ఘంటసాలగారు ఆలపిస్తున్నారు.

సత్యభామ కృష్ణమోహాన్‌ను చూసి—"రండి....రండి మీకోసమే ఎదురు చూస్తున్నాను" అంటూ ఆహ్వానించింది.

"థ్యాంక్యూ, థ్యాంక్యూ వెరీమచ్! ఈ కృష్ణమోహానుడు సత్యభామ కొరకు క్షణమొక యుగంగా నిన్నటి

నుండి వేచియున్నాడు. నీ కౌగిలిలో కరిగిపోయి నన్ను నేను మరిచిపోయే క్షణం కొరకు ఎదురు తెన్నులు చూస్తున్నాను."

ఇంటాక్సికేటెడ్ కండిషన్‌లో ఉండటం వలన అతని మాట కొంచెం తడబడుతోంది.

"నేనూ నీకోసమే ఎదురుచూస్తూ—కూర్చున్నాను." అంటూ లోనికి వెళ్ళి స్కాచ్ విస్కీ, జీడిపప్పు ఐస్ క్యూబ్స్, గ్లాసులు తీసుకొచ్చి టీపాయ్ మీద పెట్టింది.

ఆమె చేసిన ఏర్పాట్లను చూసి కృష్ణమోహన్ చాలా సంతోషించాడు.

సత్యభామ బాటిల్ తెరిచి రెండు గ్లాసుల్లో విస్కీ పోసి—ఐస్ క్యూబ్స్ వేసి, గ్లాసు అతనికి అందించింది.

ఇద్దరూ 'చీర్స్' చెప్పుకొని త్రాగడం మొదలు పెట్టారు.

కృష్ణమోహన్ అంతకుముందే తాగి వున్నాడు. కాబట్టి తొందరగా కిక్ ఇచ్చింది. ఏదేదో మాట్లాడేస్తున్నాడు.

"భామ.... భామ.... భామా! నీకు నా మీదెంత ప్రేమా!" అంటూనే కుర్చీమీదనుండి దభీమని పడిపోయాడు. ఇప్పుడు అతని శరీరంలో రక్తానికి బదులు ఆల్కహాలు ప్రవహిస్తోంది. అతని మెదడు ఆలోచించే శక్తిని, విచక్షణా జ్ఞానాన్ని కోల్పోయింది.

ఆ అవకాశం కొరకే యెదురుచూస్తున్న సత్యభామ అతన్ని ఈడ్చుకొనివెళ్ళి, మంచంమీద పడుకోబెట్టి తాళ్ళతో గట్టిగా కట్టివేసింది.

ఆమె ఏం చేస్తుందో, ఎందుకు చేస్తుందో తెలుసుకో లేని స్థితిలో వున్నాడు కృష్ణమోహన్.

రాత్రంతా అతను మంచంమీద అదే స్థితిలో వున్నాడు.

తెల్లవారింది!

ఆల్కహాలు ప్రభావం దిగిపోయింది.

అతని మెదడు ఆలోచించే శక్తిని, విచక్షణా జ్ఞానాన్ని సంతరించుకుంది.

తాను ఒక మంచానికి కట్టివేయబడి వున్నాడనే సంగతి తెలుసుకొని ఆశ్చర్యపోయాడు. చేతులు, కాళ్ళు కదిపి చూశాడు. ఊహు కొంచెమైనా కదల్లేదు. నైలాన్ తాడుతో గట్టిగా కట్టివేయబడి వున్నాడతను.

తను ఎందుకీ మంచంమీద బందీగా వున్నాడు. అతను ఆలోచించడం మొదలుపెట్టాడు.

కొన్ని క్షణాల తర్వాత అతనికి అంతా గుర్తొచ్చింది. వెంటనే "సత్యభామా!" అని పెద్దగా అరవబోయాడు. కానీ, అతను అశక్తుడయ్యాడు.

అతని నోటికి ప్లాస్టర్ అంటించి వుంది.

సత్యభామను పిలవడానికని — "ఊఁ" అంటూ మూలగడం మొదలెట్టాడు.

కాలకృత్యాలు తీర్చుకొని, శుభ్రంగా స్నానంచేసి-టాయిలెట్ అయి తీరిగ్గా అతని మంచం దగ్గరకి వచ్చి, ఎగతాళిగా నవ్వుతూ నిల్చుంది. చేతిలో కొరడా వుంది.

సత్యభామను చూసి-అతను ఏదో మాట్లాడబోయాడు. నోటికి ప్లాస్టర్ అంటించి వుండటంవలన అతను మాట్లాడలేకపోయాడు.

అతను ఏం మాట్లాడుతాడో విందామని — అతని నోటికి అంటించి వున్న ప్లాస్టర్ను తీసివేసింది సత్యభామ.

"సత్యభామా, యేమిటి నన్ను ఇలా అన్యాయం చేశావు. నన్ను ఎందుకిలా బంధించావు. కాళ్ళూ చేతులు నొప్పి పెడుతున్నాయి. దయచేసి త్వరగా విప్పు!"

సత్యభామ క్రూరంగా చూస్తూ నవ్వింది.

"నీ కలాంటి కాసి జరగాల్సిందే! నిన్ను ఈ స్థితిలో చూడాలని నేను ఎంతో కాలంగా ఎదురుచూస్తున్నాను. ఇన్నాళ్ళకు నా కలలు పండాయి."

"నీకు నేనేమి అన్యాయం చేశానని—నన్ను ఇలా హింసిస్తున్నావు."

"రాక్షసుడా! నువ్వు అన్యాయం చెయ్యనిదెవరికిరా?" అంటూ చేతిలో వున్న కొరడాతో అతన్ని ఇష్టమొచ్చినట్లు బాదింది, నోటికి ఎప్పటిలా ప్లాస్టర్ అంటించి.

కాస్సేపటి తర్వాత స్పృహకోల్పోయాడు.

8

రెండురోజులు గడిచాయి

కృష్ణమోహన్ కనిపించకపోవడంతో అతని తల్లిదండ్రులు కంగారుపడిపోయి అతనికోసం అన్నిచోట్ల వాకబు చేశారు.

ఎక్కడా అతని ఆచూకి తెలియలేదు.

కృష్ణమోహన్ తండ్రి వెంకటేశ్వర్రావుగారు కారువేసుకొని—దగ్గరలో వున్న పోలీసుస్టేషన్ కొచ్చారు.

సబ్ఇన్స్పెక్టర్ నర్సింహారావు యేదో రాసుకుంటూ కూర్చున్నాడు.

వెంకటేశ్వర్రావుగారు దగ్గరికివెళ్ళి "ఎక్స్క్యూజ్ మి" అన్నాడు.

సబ్ఇన్స్పెక్టర్ రాసుకుంటున్నవాడు కాస్తా, ఎవరా, అని తల ఎత్తి చూశాడు.

ఎదురుగా అజానుబాహుడైన అపరిచిత వ్యక్తి కనిపించాడు. అతనొక గౌరవనీయమైన వ్యక్తిగా, డబ్బుతో వచ్చిన హుందాతో వెలిగిపోతున్నాడు.

“టేక్ యువర్ సీట్!” అన్నాడు యస్.ఐ.

అతను కూర్చున్నాడు.

తాను చెప్పదల్చుకున్నది యెలా మొదలు పెట్టాలో అతనికి అర్థంకాక రెండుక్షణాలు ఆగాడు.

యస్.ఐ. చొరవతీసుకొని—“టెల్ మీ, వాట్ కెన్ ఐ డూ ఫర్ యూ!” అన్నాడు.

“మా అబ్బాయి కృష్ణమోహన్ గత రెండురోజులుగా కనిపించడంలేదండి! నాకేదో కంగారుగా వుంది” అన్నాడు.

“ఇంట్లో చెప్పకుండా, యేదైనా వూరికిగానీ వెళ్లాడేమో?”

“లేదండి! అతను ఇంట్లో చెప్పకుండా యెక్కడికీ వెళ్ళడు.”

“ఐసీ! ఇంట్లోంచి బయటికి వెళ్ళేటప్పుడు ఎక్కడికెళుతున్నానని చెప్పాడు!”

“రెండో ఆట సినిమా చూసి తిరిగొస్తానని చెప్పాడండి!”

“ఏ సినిమా కెళ్తానని చెప్పాడు?”

“అది చెప్పలేదండి!”

“ఇంట్లోంచి ఎన్ని గంటలకు బయలుదేరాడు?”

“సాయంత్రం ఐదున్నరకు.”

“నడిచి వెళ్ళాడా?”

“లేదు, స్కూటర్ మీద వెళ్లాడు.”

“అయిదున్నరకు బయలుదేరితే-మొదటి ఆట సినిమా

తేలికగా చూడటానికి అవకాశముంది కదా?"

"అదే నాకూ తెలియడంలేదు. బహుశా వేరే ఏదైనా పని వుండి—అలా చెప్పి వెళ్ళారేమో?"

"వేరే యేదైనా పని అంటే—అతనికి యెలాంటి పనులు వుంటాయి?"

"ఎలాంటి పని అంటే నేనెలా చెప్పగలను. వ్యాపార వ్యవహారాలను అతను బాగా పట్టించుకోడు. స్నేహితులతో జాలీగా తిరుగుతూంటాడు."

"మీరే వ్యాపారం చేస్తారు."

"హొగాకు వ్యాపారం!"

"అతని స్నేహితులందరిని వాకబు చేశారా? లేకపోతే వాళ్ళ అడ్రసులు ఇవ్వండి! మేము యెంక్వయిరీ చేస్తాం!"

"స్నేహితులందరినీ వాకబు చేశామండి! అసలు మొన్న వాళ్ళకు కనిపించలేదని చెప్పారు. అతని స్నేహితులందరి అడ్రసులు రాసుకొచ్చాను. మీరుకూడా ఒకసారి ఎంక్వయిరీ చేయండి!"

యస్.ఐ. అతను ఇచ్చిన కాగితాన్ని అందుకొని ఒకసారి చదువుకున్నాడు.

"మీ అబ్బాయి ఫోటో తెచ్చారా?"

వెంకటేశ్వరరావుగారు వెంటనే తనతోపాటు తెచ్చిన క్యాబినెట్ సైజు ఫోటో కాపీ యస్.ఐ.కు అందించాడు.

యస్.ఐ. నర్సింహారావు ఆ ఫోటో చూసి ఆశ్చర్యపోయాడు.

సరిగ్గా అదే సైజు అలాంటి ఫోటో తనవద్ద వుంది. అతను వెంటనే తన డ్రాయర్ తెరిచి చూశాడు.

ఒక పిటీషన్‌తో పాటు అతని ఫోటో జత చేసి వుంది. అది నల్లకుంటలో వుంటున్న పల్లవి అనే అమ్మాయిని కృష్ణమోహన్ అనబడే ఇతను పెళ్ళిచేసుకుంటానని మోసగించి—తనను అనుభవించి మళ్ళీ కనిపించకుండా, పారిపోయాడని—తనకు న్యాయం జరిగేటట్లు చూడమని ఆ పిటీషనులో అభ్యర్థించింది.

గత వారం రోజులుగా తను ఇతనుకొరకే వెతుకుతున్నాను.

ఆ విషయమేమి చెప్పకుండా—"ఆల్ రైట్, మేము ఇతని ఆచూకీతీస్తాము. దయచేసి మీరొక పిటీషన్ రాసి సంతకంచేసి ఇవ్వండి! తదుపరి చర్యలు మేము తీసుకుంటాము" అన్నాడు యస్.ఐ. నర్సింహారావు.

వెంకటేశ్వర్రావు అక్కడే కూర్చొని—గబగబా పిటీషన్ రాసి—యస్.ఐ. చేతికి అందించాడు.

యస్.ఐ. ఆ పిటీషన్ అందుకొని—"ఇక మీరు వెళ్ళి రావచ్చు! మీ అబ్బాయి ఆచూకి తీయటానికి మేము తగిన ప్రయత్నాలు చేస్తాము" అన్నాడు.

"యస్.ఐ.గారు దయచేసి—త్వరగా మా అబ్బాయి ఆచూకీతీసి—వాడు యేవైనా కష్టాల్లో ఇరుక్కుంటే—కాపాడండి! నా సంతోషంగా యిస్తున్నాను. యిది వుంచండి!" అంటూ ఒక పచ్చనోట్లకట్ట అతని ముందుంచాడు.

యస్.ఐ. నర్సింహారావు అతనివంక తీవ్రంగా చూసి—"ఆ డబ్బు వెనక్కు తీసుకోండి!" అన్నాడు.

"ఫర్వాలేదు వుంచండి సార్!" అన్నాడు బ్రతిమాలుతున్న ధోరణిలో.

"మీరు ఆ డబ్బు వెనక్కి తీసుకోకపోతే—లంచం

ఇవ్వడానికి వచ్చాడని — మీమీద కేసు పెట్టాల్సి వస్తుంది!" అన్నాడు.

అతను ఆ మాట ఆ నేసరికి వెంకటేశ్వర్రావు ఖంగు తిన్నాడు. ఎంతో వ్యవహార దక్షత, వ్యాపార దక్షత ఉన్న వెంకటేశ్వర్రావు అలాంటి సమాధానం ఇంతవరకు వినలేదు.

చటుక్కున ఆ డబ్బు వెనక్కి తీసేసుకొని — "ఇందులో నా దురుద్దేశమేమి లేదు సార్! డబ్బిస్తే మా వాడి ఆచూకి తీయడంలో మీరు కాస్త శ్రద్ధ వహిస్తారని తప్పిస్తే—మిమ్మల్ని అవమానపరచడం నా ఉద్దేశ్యం కానేకాదు."

"అబ్బాయి గానీ, అమ్మాయి గానీ కనిపించకుండా పోయారంటే ఆ తల్లిదండ్రుల మానసిక క్షోభ యెంతో నేను తేలిగ్గా వూహించగలను. అలాగే వాళ్ళ ఆచూకీ తీయడంలో నేను ఏమాత్రం అశ్రద్ధ వహించను. ఏది ఏమైనా—మీరిలా డబ్బు ఇచ్చి—లంచగొండితనాన్ని ప్రోత్సహించడం, గర్హనీయం. ఇకముందు అలాంటి ప్రయత్నం చేయరని ఆశిస్తాను."

"ఆల్ రైట్, మీరు చెప్పింది గుర్తుంచుకుంటాను" అని వెనక్కి తిరిగివచ్చాడు వ్యవహార జ్ఞానం తెలిసిన వెంకటేశ్వర్రావు.

9

సత్యభామ ఆఫీసుకు వెళ్ళి—ఆరుగంటలకు యింటికి తిరిగొచ్చింది. తాళంతీసి లోనికి వెళ్ళింది.

లోపల గదిలో మంచంమీద కృష్ణమోహన్ బందీ కృతుడై, వెల్లకిలా పడివున్నాడు. అతను దాదాపు మూడు రోజుల నుండి అన్నపానీయాలు లేకుండా ఆ

మంచంమీద పడివున్నాడు. అతని ముఖం బాగా పీక్కు-పోయింది. కళ్ళు లోపలికి పోయి కాంతివిహీనంగా వున్నాయి.

అరకపుండా అతని నోటికి ప్లాస్టర్ అంటించి ఉంది. సత్యభామ అతని దగ్గరికి వెళ్ళి క్రూరంగా నవ్వి—అతని నోటికున్న ప్లాస్టర్‌ను తీసివేసింది. అతను అతి భారంగా కళ్ళు తెరిచి—సత్యభామవైపు చూశాడు.

"దాహం.... దాహం!" నూతిలో నుంచి వచ్చినట్లుంది శబ్దం. అతను పూర్తిగా బలహీనుడై పోయాడు.

సత్యభామ అతనికి నీళ్ళు యివ్వడానికి బదులు చెంప ఛెళ్ళుమనిపించింది.

కృష్ణమోహన్ ఆ దెబ్బకు తట్టుకోలేక విలవిల లాడి పోయాడు.

ఓ నిముషంపాటు సొమ్మసిల్లి పోయాడు. తేరుకొని—"సత్యభామగారు, నన్ను యెందుకిలా చిత్రహింస చేస్తున్నారు? నేను మీకు యేం పాపం చేశాను?" ఎంతో కష్టంగా ఆ మాత్రం పలకగలిగాడు.

సత్యభామ తనివితీరా నవ్వి—"నువ్వెలగూ ఇవేళ రేపో చావబోతున్నావు, కాబట్టి నీ చావుకు కారణ మేమిటో—నీకు తెలియకపోతే, దానికి అర్థమే లేదు" అని కాస్సేపాగింది.

సత్యభామ ముఖం యెంతో గంభీరంగా మారి పోయింది. ఆమె మనసులో ఉదయించిన ఆలోచన తాలూకు భావాలు ఆమె కంటినుండి నీరు తెప్పించినట్లున్నాయి. ఆమె వెంటనే వాటిని తుడుచుకొని మనస్సును గట్టిపరుచుకుంది.

"శకుంతల నీకు తెలుసా?"

అతను మాట్లాడలేదు.

"ఊం చెప్పు!" అంటూ ముఖం మీద బలంగా గుద్దింది.

అతను బాధగా మూలిగి "తెలుసు .... ఆమెకు నేను...." అతని నోట్లోంచి మాట సరిగ్గా రావడంలేదు.

"అమాయకురాలైన మా అక్కయ్యను ప్రేమిస్తున్నాను. పెళ్ళి చేసుకుంటాను, సిరిసంపదల మధ్య తుల తూగిస్తాను, అని మాయమాటలు చెప్పి, ఆమెను లోబర్చుకొని గర్భవతిని చేశావు. అది పెళ్ళి చేసుకోమని నిన్ను ప్రాధేయపడితే ఆ కడుపు నావల్లనే అయ్యిందని గ్యారంటీ ఏమిటి? నాలాంటివారు ఎందరో—అని, నీ మాటల ఈటెలతో దాని మనస్సుకు గాయం చేశావు. తనకు జరిగిన అన్యాయాన్ని చెప్పుకునేందుకు మీ నాన్న దగ్గరకెళితే—ఆయన నానా మాటలని మెడబట్టి గెంటించాడు.

పెళ్ళి కాకుండానే గర్భవతి అయినందుకు—తన ముఖం ఈ లోకానికి చూపెట్టలేక—అవమానభారంతో ఆత్మహత్య చేసుకొని ఈ లోకంనుండి శాశ్వతంగా వెళ్ళిపోయింది" సత్యభామకు తన అక్క గుర్తుకురావడంతో గుండెల్లోంచి ఉప్పెనలా తన్నుకొస్తున్న దుఃఖాన్ని ఆపుకోలేక ఆమె కళ్ళు జలజలా వర్షించాయి.

కృష్ణమోహన్ నిశ్శబ్దంగా రోదిస్తున్న సత్యభామను చూసి—"నన్ను క్షమించండి సత్యభామగారు. మీ అక్కయ్య చనిపోవడానికి నేనే కారకుడిని.... నేను పాపిష్ఠివాడిని....నన్ను క్షమించి వదిలెయ్యండి....ఇక ముందు యిలాంటి పొరపాట్లు చెయ్యను" బాధగా అన్నాడు.

సత్యభామ క్రూరంగా నవ్వింది.

"నిన్ను వదిలెయ్యాలా? ఇంకెంతమంది ఆడవాళ్ళ జీవితాలతో ఆటలాడుకుందామనుకుంటున్నావు."

"నన్ను నమ్ము. నాకు బుద్ధి వచ్చింది."

"నిన్ను వదిలేస్తే, నేను బ్రతికీ చచ్చినదానితో సమానమే! నిన్ను చంపడమే నా జీవిత లక్ష్యం. నీ మాయ మాటలు విని మోసపోవడానికి నేను మా అక్కయ్యను కాను. నిన్ను యిలా చిత్రహింస పెట్టి చంపేస్తే—మా అక్కయ్య ఆత్మ శాంతిస్తుంది. నీచే మోసపోయిన ఎందరో ఆడబడుచులు నీ చావు వార్త తెలిసి ఎంతో సంతోషిస్తారు."

మరో రెండురోజులు గడిచాయి.

కృష్ణమోహన్ ఆకలిదప్పికలతో—చిత్రహింసలతో—ఆదే మంచంమీద క్రూరమైన చావు చచ్చాడు. ఆ శవాన్ని అతని తండ్రికి కానుకగా పంపించింది.

తన జీవిత ధ్యేయం నెరవేరినందుకు సంతోషించి, సత్యభామ పోలీసుస్టేషనుకు వెళ్ళి లొంగిపోయింది.

—: అ యి పో యి ం ది—